జగనే మళ్లీ సీఎం కావాలన్నది ప్రజల ఆకాంక్ష

- ప్రజల ఆకాంక్షను నెరవేర్చే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి
- రూ.2లక్షల కోట్లు పేదలకు పంచిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిది
- ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే నినాదాన్ని బలంగా తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే మానుగుంట


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి


సమావేశానికి హాజరైన వాలంటీర్లు, పార్టీ శ్రేణులు

కందుకూరు: క్షేత్రస్థాయిలో వందకి 80 శాతం కుటుంబానికి రాష్ట్రానికి తిరిగి జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని, ఇదే విషయాన్ని అనేక సర్వేలు ఇప్పటికే స్పష్టం చేశాయని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక వెంగమాంబ పంక్షన్‌హాల్‌లో జరిగిన వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పార్టీ శ్రేణుల వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వీరికి తోడుగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పనిచేస్తున్నారని చెప్పారు. ఇంత నెట్‌వర్క్ ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీకి లేదన్నారు. కావున ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయ పరిధిలో అర్హులైన ఏ ఒక్కరూ మిగిలిపోకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వివరించారు. ముఖ్యమంత్రి విపరీతంగా అప్పులు చేస్తున్నారని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నాయని కానీ ఏ కాగ్ నివేదిక కాని, కేంద్ర ప్రభుత్వ నివేదికలు కాని అప్పులను తప్పుపట్టలేదనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. తెచ్చిన ప్రతి రూపాయిని పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తున్నారని చెప్పారు.

95శాతం మేనిఫెస్టోను అమలు చేశారు..

ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టో హామీలను 95శాతం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని, కానీ చంద్రబాబునాయుడు ప్రభుత్వ కాలంలో 25శాతం మేనిఫెస్టో హామీలు కూడా అమలు చేయని విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. కరోనా కాలంలోను పథకాలు ఆగకుండా అమలు చేశారన్నారు. పేదల ఆర్థిక స్వావలంబన కోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని, ఆయన్ను మరోసారి గెలిపించుకునే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధికి చిరునామా జగనే...

అలాగే అభివృద్ధి లేదు అనే మాట్లాడే వారికి నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని స్పష్టం చేశారు. పోర్టులు, పిప్పింగ్ హార్బర్‌ల నిర్మాణం జరుగుతున్నాయని, త్వరలోనే చేవూరు, రావూరు ప్రాంతంలో 4వేల ఎకరాల్లో అతిపెద్ద పరిశ్రమ రానుందని చెప్పారు. జగన్ ఢిల్లీ వెళ్తుంటే ఏ పథకం తెస్తాడో, ఎన్ని నిధులు తెస్తాడో అని నేడు ప్రతిపక్షాలు భయపడే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. కావున జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, 2024లో మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలన్నారు.

నీతి, నిజాయితీని తాకట్టు పెట్టలేను...

నియోజకవర్గంలో తాను ఇసుక, మట్టిలో అక్రమాలకు పాల్పడుతున్నానంటూ ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని, అదే సందర్భంలో తమను ఇసుక, మట్టి కూడా తోలుకోనీయడం లేదంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు తనపై ఆగ్రహం ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. కానీ ఎవరు ఏం మాట్లాడినా తన తండ్రి ఇచ్చిన నీతి, నిజాయితీని మాత్రం తాకట్టు పెట్టలేనని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడే ప్రతి మాటకి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. జగన్‌ని ముఖ్యమంత్రి చేయడంపైనే పార్టీ శ్రేణులు దృష్టి పెట్టాలని, జగన్ అంటేనే తెరిచిన పుస్తకం లాంటి వాడని అదే విషయాన్ని ప్రజలకు చెప్పాలన్నారు.

నిబద్ధత కలిగిన వ్యక్తి జగన్

మంచి జరిగితేనే ఓటు వేయండి అని అడుగుతున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, కార్పొరేట్ రాజకీయాలకు భిన్నంగా రాజకీయాలు చేస్తూ నిబద్ధత, చిత్తశుద్ధి ఉన్న నాయకుడు జగన్ అని నియోజకవర్గ పరిశీలకుడు కొమ్మూరి కనకారావు మాదిగ అన్నారు. దేశంలో రాజకీయాలు జగన్‌మోహన్‌రెడ్డికి ముందు, జగన్‌మోహన్‌రెడ్డి తరువాత అనే పరిస్థితి వచ్చిందన్నారు. మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసిన ఘనత జగన్‌ది అని, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు దోచుకో, దాచుకో అన్న విధానంలో పనిచేశారని విమర్శించారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, గంగవరపు వెంకట్రావ్, జెసియస్ కన్వీనర్లు ముప్పవరపు కిశోర్, చీమల రాజా, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపిన అడ్వకేట్


ఎమ్మెల్సీ తూమాటిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న రామకృష్ణ

కందుకూరు: తన అనారోగ్య సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాయం చేసిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుకి పట్టణానికి చెందిన ప్రముఖ అడ్వకేట్ రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అడ్వకేట్ రామకృష్ణ లివర్ సంబంధిత వ్యాధితో ఇటీవల అనారోగ్యం పాలైయ్యాడు. చెన్నై హాస్పిటల్‌లో చూయించుకోవడంలో లివర్ మార్పిడి చేయాలని, శస్త్రచికిత్స కోసం రూ. 23లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. నిరుపేద అయిన రామకృష్ణ అంత ఖర్చు చేసి చికిత్స చేయించుకునే పరిస్థితి లేకపోవడంతో సాయం కోసం ఎమ్మెల్సీ తూమాటి మాధవరావును ఆశ్రయించారు. దీంతో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి శస్త్ర చికిత్సకు అయ్యే రూ. 23 లక్షలను మంజూరు చేయించారు. ఈ డబ్బులతో రెండు నెలల క్రితం చికిత్స చేయించుకున్న రామకృష్ణ అనారోగ్యం నుంచి బయటపడి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మారాడు. ఈ మేరకు తనకు సాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్సీ తూమాటిని ఆదివారం కలిసి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన జీవితాంతం ముఖ్యమంత్రికి రుణపడి ఉంటానని సంతోషం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని చింతపూడి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం సోమవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు తెలిపారు. సచివాలయ పరిధిలోని ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం సోమవారం ఉదయం 9 గంటలకు మండలంలోని మోపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. సచివాలయ పరిదిలోని ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు పాకలలో 'సురక్ష' వైద్య శిబిరం

సింగరాయకొండ: మండలంలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 8.30 గంటలకు గ్రామ సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాకల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ధీరేందర్ కుమార్ తెలిపారు.

కొండపి మండలం కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఉదయం 8.30 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పెట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.అనూష తెలిపారు. పేద లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

కందుకూరు రూరల్: టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులలో స్పాట్ అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.రవికుమార్ తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలన్నారు. బీఏ పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, స్పెషల్ ఇంగ్లిష్, బీఎస్సీ మ్యాథ్స్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ, బీకాం కంప్యూటర్స్ మేజర్ కోర్సులలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనారోగ్యంతో సర్పంచ్ రాఘవులు మృతి

వలేటివారిపాలెం: అనారోగ్యంతో కలవళ్ల సర్పంచ్ దుగ్గిరాల రాఘవులు(33) ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు మృతి చెందారు. రాఘవులు 2021లో సర్పంచ్‌గా గెలుపొందారు. ఈయన ఏడాదిగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. నాలుగు రోజుల క్రితం చికిత్స నిమిత్తం నారాయణ అస్పత్రితో చేర్చగా ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈయన మృతికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ మౌనిక, వైస్ ఎంపీపీ స్వర్ణ నరసింహం ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికే క్షేత్ర స్థాయి పర్యటనలు


వార్డులో పర్యటిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటనలో చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని డిపో పరిసర ప్రాంతాల్లో ఆదివారం సమస్య- పరిష్కారంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ నీరు, డ్రైనేజీ, వీధిలైట్ల సమస్య పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. స్థానికులు డ్రైనేజీ సమస్యను చైర్మన్ గఫార్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణ చర్యగా సచివాలయ సిబ్బంది, శానిటరీ సిబ్బందిని పిలిపించి పారిశుధ్య పనులు చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది స్రవంతి, కృష్ణారెడ్డి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో జగనన్న కాలనీకి విద్యుత్ సౌకర్యం


యర్రారెడ్డిపాలెంలో విద్యుత్ లైన్ ప్రారంభిస్తున్న సర్పంచ్ మల్లికార్జున

లింగసముద్రం: మండలంలోని యర్రారెడ్డిపాలెంలో జగనన్న కాలనీకి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రూ.25 లక్షలతో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ డి.మల్లకార్జున చెప్పారు. గ్రామంలోని జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మిస్తుండడంతో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.25 లక్షలతో మండలంలోని వెంగళాపురం నుంచి ఎర్రారెడ్డిపాలెంలోని జగనన్న కాలనీ వరకు త్రీఫేస్ విద్యుత్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక కాంట్రాక్టు ద్వారా విద్యుత్ స్తంభాలు ఏర్పాటును ప్రారంభించినట్లు చెప్పారు.

అమరవీరుల త్యాగాలే మనకు స్ఫూర్తి

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


అమృత్ కలశయాత్ర ప్రారంభంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: దేశ స్వాతంత్ర్యంలో అమరవీరుల త్యాగ స్ఫూర్తి ఆదర్శనీయమని ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్శిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్, మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అమృత్ కలశయాత్రను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మహనీయుల త్యాగల ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలని కొనియాడారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు పూర్తి చేసుకున్న అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రభుత్వం మేరి మట్టి మేరా దేశ్ (ఆజాదీకా అమృత్ మహోత్సవ్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమరవీరుల స్మారక చిహ్నాల ఏర్పాటుకు అమృత్ కలశాన్ని (మట్టి, బియ్యంను) కనిగిరి మండలం నుంచి పంపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, వైస్ ఎంపీపీలు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, జి.ధనుంజయ్, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, జేసీఎస్ పట్టణ, మండల కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు యాదవ్, అట్లా రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నారాయణరెడ్డి, గోవిందరెడ్డి, అడివిరెడ్డి, నాగేంద్రారెడ్డి, మాలీ యాదవ్, చెరుకూరి చిన కాశయ్య, మండల పరిషత్, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది లక్ష్మీ పార్వతీ, రహమత్ బాషా, అన్నమ్మ, జె.ఫ్రాన్సిస్ బాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

స్వర్గధామం అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కనిగిరి రూరల్: హిందు స్మశాన వాటిక (స్వర్గధామం) అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యులు కావాలని కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం అన్నారు. స్వర్గధామం అభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా దేవకి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్వర్గధామం త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికే కొన్ని అభివృద్ధి నిర్మాణాలు, కట్టడాలు జరిగాయని, మరో రూ.50 లక్షల పనులు జరగాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, ట్రెజరర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, ముత్యాల శ్రీనివాసులరెడ్డి, బొగ్గరపు శ్రీనివాసులు, పచ్చవ చంద్రశేఖర్, కల్లు రమణారెడ్డి దోసపాటి మహేశ్వర్‌రెడ్డి పరకు గోపి, మాకినేని నర్శింహరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరాధన మహోత్సవాలు ప్రారంభం


శివరామ బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

పామూరు: మండలంలోని అనుమునిగిరి శివరామ బ్రహ్మేంద్రస్వామివారి 128వ ఆరాధన మహోత్సవాలు ఆదివారం అనుమునిగిరి శివరామబ్రహ్మ క్షేత్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామడుగు శివరామదీక్షితులు ఉదయం స్వామికి సుప్రభాతసేవ, కలశ తీర్థం, పూలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులను తీర్చుకున్నారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఆలయప్రాంగణంలో, విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో ఆలయ సమీపంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయాన్ని ప్రత్యేక విద్యుద్దీపాలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఈశ్వరీదేవి మఠాధిపతులు వీరశివకుమారస్వామి, విశ్వబ్రాహ్మణసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు, విశ్వబ్రాహ్మణసంఘం నొస్సం నాగేంద్రాచారి పలువురు ప్రత్యేక పూజలు చేశారు. వి.ప్రసాదాచారి, శ్రీనివాసాచారి, రామాచారి, సాయిబ్రహ్మం, వినోదబ్రహ్మం, బాలబ్రహ్మాచారి, మల్లికార్జున పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తూమాటి పరామర్శ


ఎంపీటీసీ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ తుమాటి

ఉలవపాడు: మండల పరిధిలోని పెదపట్టపుపాలెం ఎంపీటీసీ అరుణమ్మ భర్త తిరుపాలు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ఆదివారం పెదపట్టపుపాలెంలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎంపీటీసీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట సచివాలయ కన్వీనర్ సోమయ్య, కందుకూరు నాయకులు గ్యాస్ కొండయ్య ,పెదపట్టపుపాలెం గ్రామస్తులు ఉన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఎన్నికలకు వెళ్దాం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


గ్రామ నాయకులతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: రానున్న ఎన్నికల్లో ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఆదివారం పామూరు మండలం కొడిగుంపల, బలిజపాలెం, వెస్ట్ కట్టకిందపల్లి పంచాయతీల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ మాట్లాడుతూ మండల, గ్రామ, వార్డు స్థాయిలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గృహ సారథులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో లబ్ధి జరిగిన సంక్షేమాన్ని ప్రతి ఇంట్లో క్షుణ్ణంగా వివరించి, ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా ఓటర్లను చైతన్యవంతులు చేయాలన్నారు. ప్రతి బూత్‌లో మెజార్టీ వచ్చేలా పార్టీ శ్రేణులంతా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో ఏదైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతినిధుల సభకు తరలిరండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా

హనుమంతునిపాడు: విజయవాడలో సోమవారం జరిగే పార్టీ ప్రతినిధుల సభకు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దగొల్లపల్లిలో ఆదివారం జరిగిన జగనన్న నీవే మా నమ్మకం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విజయవాడలో జరిగే ప్రతినిధుల సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తారన్నారు. ఈ నెల 11 నుంచి ప్రతి గ్రామంలో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసి సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను, వైఎస్సార్ సీపీ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం సావిత్రి, సర్పంచ్ నక్కా అరుణ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురు ప్రసాదు, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మహిళా సంఘ అధ్యక్షుడు కస్తాల బేబి, సచివాలయ మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్ సంఘ మండల అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కన్వీనర్లు దేవిరెడ్డి శంఖరెడ్డి, ఏరువ వెంకటరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, బాలాజీ, రాజు, సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి, చెక్కా రాము, కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

12 మంది జూదరుల అరెస్టు

కందుకూరు రూరల్: కోడి పందేల స్థావరాలపై కందుకూరు రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి నిర్వాహకులను అదుపులోనికి తీసుకున్నారు. ఎస్సై తిరుపతయ్య తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పాలూరు గ్రామ పరిధిలోని మామిడి తోటల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారంతో తమ సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో 12 మందిని అదుపులోకి తీసుకోగా రూ.58750 నగదు, ఐదు కోళ్లు, 15 బైక్‌లు స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. వీరిని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మహానివేదన, గోపూజ


గోపూజలో పాల్గొన్న ఆలయ ఈవో, కమిటీ సభ్యులు, భక్తులు

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన కార్యక్రమం రుత్వికులు మంకాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోవుకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ముందుగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి అభిషేకం, విశిష్ట పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామిగర్భాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం భజంత్రీల మేళతాళాలన డుమ ఆలయంచుట్టూ నైవేద్యంతో ఆలయంచుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డి, కమిటీ సభ్యులు మంచికంటి మధుసూదనరావు, కొమ్మినేని వెంకట్రావు, గుత్తి వెంకట రాజా, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

యానాదులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

- యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంచలయ్య


సంఘీభావం తెలుపుతున్న యానాది సంఘ నాయకులు

సింగరాయకొండ: యానాదులకు చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ టీపీ నగర్ లో ఆదివారం యానాదుల సంక్షేమ సంఘం, యానాది గిరిజన ఉద్యోగుల సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. యానాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. యానాదులకు చట్టసభల్లో 5 స్థానాలు తప్పనిసరిగా కేటాయించాలని, ఒక ఎమ్మెల్సీ, ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వడంతోపాటు ఎస్టీ కమిషన్‌లో సభ్యులుగా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 29వ తేదీ ఒంగోలులో నిర్వహించే యానాదుల రాజకీయ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, కోశాధికారి రావూరి ప్రభావతి, యానాది గిరిజన ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చేవూరి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు కె.మాల్యాద్రి, మల్లవరపు సీత, రాధ, రమణ, మాకాని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

గుడ్లూరు: మండలంలోని పూరేటిపల్లిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజశేఖరరావు, మండల వైద్యాధికారి మారుతీరావు ఆదివారం తెలిపారు. గ్రామ సచివాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలు వరకు వైద్య పరీక్షలు చేస్తామని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలేరమ్మ తల్లికి పూజలు

జరుగుమల్లి: మండలంలోని కామేపల్లిలో పోలేరమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అభిషేకాల అనంతరం అమ్మవారి మూలవిరాట్‌ను అర్చకుడు శ్రీనివాసశర్మ ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఈఓ రావెళ్ల శివశంకర్, ఆలయ చైర్మన్ సూరంపల్లి కొండయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.

మన్నం హరిబాబుకు వరికూటి నివాళి


నివాళులర్పిస్తున్న వరికూటి

టంగుటూరు: టంగుటూరు మండలంలోని ఎం.నిడమానూరు వైఎస్సార్ సీపీ నాయకుడు, జెడ్పీటీసీ మన్నం అరుణ కుమారి మరిది మన్నం హరిబాబు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, సర్పంచి పిడుగురాళ్ల ఈశ్వరమ్మ, నాయకులు వాకా బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

గుడ్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ రాజశేఖరరావు అన్నారు. మండలంలోని చెమిడిపాడు, గుండ్లపాలెం, అడవిరాజుపాలెం, గుడ్లూరు-2 సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే, రీసర్వేలను ఎంపీడీఓ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది, వలంటీర్లు ఇంటింటి సర్వేలో భాగంగా స్మార్ట్ ఫోన్‌లు ఉన్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించిన గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందాయా లేదా అని రీ సర్వే చేస్తునట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆయన వెంట వీఓపీఆర్డీ వెంకటేశ్వరరావు ఉన్నారు.

జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలి


వరికూటితో మాట్లాడుతున్న జయకుమార్

టంగుటూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన కావూరి జయకుమార్ సెప్టెంబర్ 12న ఇడుపులపాయ నుంచి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర ఆదివారం టంగుటూరు చేరుకుంది. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబును జయకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. వరికూటి జయకుమార్ అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివవరిస్తున్నానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, ఉప్పలపాటి రామరాజు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ పాల్గొన్నారు.